C. S. (Main) Exam : 2011

D-DTN-L-UFB

TELUGU
Paper II
(Literature)

Time Allowed : Three Hours | *Maximum Marks : 300*

INSTRUCTIONS

Candidates should attempt questions 1 and 5 which are compulsory, and any THREE of the remaining questions, selecting at least ONE question from each Section.

All questions carry equal marks.

Answers must be written in Telugu.

SECTION A

1. ఈ క్రింది పద్యభాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : *20×3=60*

(a) కింది పద్యాన్ని సామాజిక దృష్టితో వివరించండి :

విపరీత ప్రతిభాష లేమిటికి నుర్వీనాథ యీపుత్త్రగా
త్ర పరిష్వంగ సుఖంబు సే కొనుము ముక్తాహార కర్పూరసాం
ద్రపరాగ ప్రసరంబుcజం దనముcజంద్ర జ్యోత్స్నయుం
బుత్త్రగా
త్రపరిష్వంగమునట్లుజీవులకు హృద్యంచే కడున్ శీతమే

Optional Province · optionalprovince.com

(b) కింది పద్యభాగాన్ని మనస్తత్త్వ దృష్టితో వ్యాఖ్యానించండి :

మఱచి తప్పియుఁనన్యుమహిమ విమర్శింపఁ
జూడవు, వినవన్యుసొబగు, వేడ్కఁ
బతిభక్తియెందుఁగీడ్పడనీవు, వేఁడుదు
తత్పుష్టియేదైవతంబుఁగనిన
నధిపుడు హర్షింప హర్షింతు, జింతింపఁ
జింతింతు, చిక్కినఁ జిక్కు దెపుడు,
గడఁజనవిచ్చిన గర్వింప నీకయుం
డిన, ఖేదమొందవు డెందమునను,

నిండుకడవరీతి నుండుదెపుడు నుంగ
భీరతకుఁగలంక చేరనీక
పతిప్రవాస వేళఁబాటించుకొనవునె
మ్మేన గరగరికలు మెఱుఁగుబోడి.

(c) కింది పద్యంలోని నిర్మాణ విశేషాల్ని తెలియజేస్తూ సారాంశాన్ని అందజేయండి :

కనఁగోరఁడొకనాఁడుఁగన్నులఁబరవధూ
లావణ్యసౌభాగ్య లక్షణములు
వినఁగోరఁడొకనాఁడు వీనులకింపుగాఁ
గొలుచువారల మీఁది కొండెములను
చిత్తంబువెడలించి జిహ్వాగ్రమునఁగోది
పలుకఁడు కాఠిన్య భాషణములు

Optional Province · optionalprovince.com

తలపఁడించుకయైన ధనకాంక్షనేనాఁడు
బంధుమిత్రాశ్రిత ప్రతతిఁజెఱుప
సతత గాంభీర్యధైర్య భడూషణపరుండు
వార్తకెక్కిన రాజన్యవర్తనుండు
సకలభూపాల జన సభా సన్నుతుండు
ధర్మతాత్పర్యనిరతుండు దశరథుండు

2. (a) గుణనిధి కథలో కనిపించే శ్రీనాథుడి సంభాషణ రచనా కౌశలాన్ని వివరించండి. *30*

(b) దుష్యంతుడి గుణ, వర్తనలను సవిమర్శకంగా పరిశీలించండి. *30*

3. (a) ద్రౌపది వృత్తాంతం ఆధారంగా తిక్కన మనస్తత్త్వ చిత్రణలోని వైశిష్ట్యాన్ని వివరించండి. *30*

(b) ఆంధ్ర నాయక శతకంలో కవి వ్యాజస్తుతిని నిర్వహించిన తీరుని ప్రస్తావించండి. *30*

4. (a) సుగాత్రీశాలీనుల కథలోని తాత్త్వికతను విశదీకరించండి. *30*

(b) మొల్ల కావ్య రచనలోని ప్రత్యేకతలను వివరించండి. *30*

Optional Province · optionalprovince.com

SECTION B

5. క్రింది కవితా భాగాలను సూచించినరీతిలో విశ్లేషించండి : *20×3=60*

(a) క్రింది కవితా పంక్తులను మనస్తత్త్వ దృష్టితో పరిశీలించండి :

స్వచ్ఛమైనట్టి ప్రణయంపు సలిలధార
పోసిపెంచిన స్నేహంపు పూలదీవ
తావులను జిమ్మునలరుల దాల్పకుండ
గాలితాకున నేలపై వ్రాలెనకట
సంజవేళల పవడంపు చాయలటుల
చిరుతప్రాయంపు కోరికల్ చెదిరిపోయె,
పర్వత శ్రేణి నిర్ఝర పంక్తులట్లు
ఆశయములెల్ల నడుగంటి యంతరించె
మత్తిలిన యొక్క చంచల మధుపమునకు
కోలుపోయితి మకరంద జాలమెల్ల
ఇంతలో వీచియెచటికోయెగిరిపోవు
మారుతముతోడ వలపులు మాయమయ్యె

(b) క్రింది పద్యాన్ని సామాజిక దృష్టితో వ్యాఖ్యానించండి :

పరమార్థంబులు
బోధసేయుదురులోభస్వాంతలైనిత్యమున్
గురువుల్ ముక్కుకు సూటిగాc దగులు
యుక్తుల్ పన్ని కైవల్యపుం

Optional Province · optionalprovince.com

దెరువుల్సూపి మహాపరాధివనుచున్
దీర్మానముల్ సేముచుం
దురు లేదాంత రథంబు సాగదను కొందున్
నేను లేకుండినన్

(c) క్రింది కవితా పంక్తులను కళాసౌందర్య దృష్టితో పరిశీలించండి :

ఈపాదములే కాదా
భఊపాలుడనైననన్ను
అనంతర సరాజ్యమ్మున
కధీశ్వరునిగ జేసెను
ఈచరణములేకాదా
రాజవాడనైననాకు
రెక్కలిచ్చిగంధర్వవ
రేణ్యునిగా నొనరించెను
ఈపదములరాపాడిన
నూపురములు చిరుగజ్జెలు
చప్పని నాబ్రతుకులోర
సధ్వనులను పలికించెను
పువురేకులు తాకినచో
బొబ్బలెత్తు నీయరికా
ళ్లను ని మిరితినా పులకిం
చును పంచ ప్రాణమ్ములు

Optional Province · optionalprovince.com

6. (a) స్త్రీ పురుష సంబంధాల విషయంలో గురజాడకు గల ఆలోచనలను ఆయన కథానికలలో వ్యక్తమైన రీతిలో వివరించండి. *30*

(b) 'ఆంధ్రప్రశస్తి' ఆధారంగా చరిత్రనుగురించి విశ్వనాథ సత్యనారాయణకు గల దృక్పథాన్ని పరిశీలించండి. *30*

7. (a) కవిత్వం గురించి రాసిన కవితల ద్వారా శ్రీశ్రీ ఆవిష్కరించిన నవ్యకవిత్వ స్వరూపాన్ని ప్రపంచించండి. *30*

(b) కృష్ణపక్షంలో ఆత్మా శ్రయ లక్షణానికి గల భావభూమికను ప్రస్తావించండి. *30*

8. (a) 'అల్పజీవి' నవల నామ సార్థక్యాన్ని వివరించండి. *30*

(b) ఎన్.జి.ఓ. నాటకంలో ప్రతిఫలించిన వాస్తవికతను నాటక రచనాకాలంనాటి పరిస్థితుల నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వివరించండి. *30*

Optional Province · optionalprovince.com